విశ్వకళ్యాణార్ధం నిమిత్తం అయ్యారు అంటే విశ్వానికి దీపంగా అయినట్లే కదా! విశ్వమంతా ఒకే బేహద్ కులం. ఆ రకంగా అయితే బేహద్ కులదీపాలు అని అనవచ్చు. కానీ హద్దులోని కులదీపాలు కాదు. బేహద్ కులదీపాలు అనండి లేదా విశ్వానికి దీపాలు అని అనండి. అవును కదా! సదా వెలిగి ఉండే దీపాలు కదా! టిమ్ టిమ్ అనేవారు కాదు కదా! లైట్ టిమ్ టిమ్ అంటుంటే కళ్ళు కూడా పాడవుతాయి. అలా చూడటం మంచిగా అనిపించదు కదా! కనుక సదా వెలిగి ఉండే దీపాలు కదా! ఇటువంటి దీపాలను చూసి బాప్‌దాదా సదా హర్షిస్తున్నారు. మంచిది.

సదా ప్రతి కర్మలో సమానత ఉంచుకునేవారికి, సదా బాబా ద్వారా ఆశీర్వాదాలను తీసుకునేవారికి, ప్రతి అడుగులో ఎగిరే కళను అనుభవం చేసుకునేవారికి, సదా ప్రేమ సాగరంలో లీనమై ఉండేవారికి, సమాన స్థితిలో స్థితులై ఉండేవారికి, పదమాపద భాగ్యవాన్‌ఆత్మలకు శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సదా ఏకీరసంగా ఎగిరే మరియు ఎగిరింపచేసే పాట పాడండి......9-5-84

జ్ఞానసాగరుడైన శివబాబా తన యొక్క జ్ఞానస్వరూప, సహజయోగి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు మనోభిరాముడైన బాబా మనోహరమైన పిల్లల మనస్సు యొక్క పాటను వింటున్నారు. అమృతవేళ నుండి ప్రతి ఒక్క మనోహరమైనవారి మనస్సు యొక్క పాటను బాప్‌దాదా వింటున్నారు. అందరు పాట పాడుతున్నారు మరియు పాట యొక్క మాట కూడా అందరిది ఒకటే. అది ఏమిటంటే బాబా. అందరు బాబా, బాబా అనే పాట పాడుతున్నారు. అందరికీ ఈ పాట పాడటం వస్తుంది. రాత్రి, పగలు పాడుతూ ఉంటారు. కానీ మాట ఒకటే అయినప్పటికీ మాట్లాడే పద్ధతి మరియు పాట రకరకాలుగా ఉంది. కొంతమందిది సంతోషం యొక్క పాట మరియు పద్ధతి. కొంతమందిది నిశ్చయం యొక్క పాట, కొంతమందిది నషా యొక్క పాట, కొంతమందిది ఎగిరే మరియు ఎగిరింపచేసే పాట. మరియు కొంతమంది పిల్లలది అభ్యాసం యొక్క పాట. అప్పుడప్పుడు చాలా బాగా మరియు అప్పుడప్పుడు సంపూర్ణ అభ్యాసం లేని కారణంగా క్రిందికి, పైకి కూడా పాడుతూ ఉంటారు.ఒక పాటలో మరొక పాట కూడా కలిసిపోతుంది. ఎలా అయితే ఇక్కడ పాటతో పాటు ఆ పాటను వినేటప్పుడు కొంతమంది ఆ పాట లేదా గీతం ద్వారా నాట్యం చేసేవారిగా ఉంటారు, కొంతమంది స్నేహంలో లీనమయ్యే వారిగా ఉంటారు, కొంతమంది పిలిచేవారిగా ఉంటారు, కొంతమంది ప్రాప్తిని పొందేవారిగా ఉంటారు. అలాగే బాప్‌దాదా దగ్గర కూడా రకరకాలైన రహస్యాలతో కూడిన పాటలను వినిపిస్తున్నారు. కొంతమంది ఈరోజుల్లో వైజ్ఞానిక ఆవిష్కరణల ప్రమాణంగా స్వతహాగానే నిరంతరం పాడుతున్నారు. స్మృతి యొక్క స్విచ్ సదా తెరిచే ఉంటుంది అందువలన స్వతహాగానే మరియు సదా పాడుతూ ఉంటారు. అందరు మనస్సుతోనే పాడుతున్నారు కానీ కొంతమందిది సదా, స్వతహాగా మరియు ఏకీరసంగా ఉంటుంది.కొంతమందిది మ్రోగించడం ద్వారా మ్రోగుతుంది కానీ రకరకాలైన పాటలు ఉన్నాయి


Created by Universal Document Converter

అప్పుడప్పుడు ఒకవిధంగా, అప్పుడప్పుడు ఒకవిధంగా పాడుతున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క పాట విని సంతోషిస్తున్నారు - అందరి మనస్సులో ఒకే బాబా నిండి ఉన్నారు అని. సంలగ్నత కూడా ఒకనితోనే ఉంది. అన్నీ కూడా ఒక బాబా కోసమే చేస్తున్నారు. సర్వసంబంధాలు కూడా ఒక బాబాతోనే జోడించబడి ఉన్నాయి.స్మృతిలో, దృష్టిలో, ముఖంలో ఒకే బాబా. బాబాని మీ ప్రపంచంగా చేసుకున్నారు. ప్రతి అడుగులో బాబా స్మృతి ద్వారా కోటానుకోట్ల సంపాదన కూడా జమ కూడా చేసుకుంటున్నారు.

ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకంలో శ్రేష్ఠభాగ్యం యొక్క సితార మెరుస్తూ కనిపిస్తుంది. ఆవిధమైన శ్రేష్ఠ విశేషాత్మలు విశ్వం ముందు ఉదాహరణగా కూడా అయ్యారు.కిరీటము, తిలకము, సింహాసనాధికారిగా కూడా అయ్యారు. ఆవిధమైన శ్రేష్ఠాత్మల గుణాల యొక్క పాటలు స్వయం బాబా పాడుతున్నారు. బాబా ప్రతి ఒక్క బిడ్డ యొక్క పేరు యొక్క మాలను స్మరణ చేస్తున్నారు. ఈవిధమైన శ్రేష్ఠభాగ్యం అందరికీ లభించింది కదా! పాట పాడుతూ, పాడుతూ ఎందుకు మారిపోతున్నారు? అప్పుడప్పుడు ప్రాప్తి యొక్క, అప్పుడప్పుడు పిలవటం యొక్క, అప్పుడప్పుడు బలహీనత యొక్క పాట పాడుతున్నారు.ఈ పాట ఎందుకు మారిపోతుంది? సదా ఏకీరసంగా ఎగిరేటువంటి మరియు ఎగిరింపచేసే పాట ఎందుకు పాడటంలేదు? ఎలాంటి పాట పాడాలంటే వినేవారికి రెక్కలు రావాలి మరియు ఎగరాలనిపించాలి. కుంటివారికి కాళ్ళు వచ్చేస్తే నాట్యం చేసేస్తారు అలాగే దు:ఖం యొక్క శయ్యపై నిద్రపోయేవారు ఈ సంతోషం యొక్క పాట విని దు:ఖం యొక్క శయ్య నుండి లేచి సుఖం యొక్క పాట పాడటం ప్రారంభిస్తారు.చింత యొక్క చితిపై కూర్చున్న ప్రాణి చింత నుండి లేచి సంతోషంతో నాట్యం చేయటం ప్రారంభిస్తారు. దు:ఖీ ఆత్మలు ఉత్సాహ, ఉల్లాసాల పాట పాడటం ప్రారంభిస్తారు. బికారి ఆత్మలు సర్వఖజానాల సంపన్నంగా అయ్యి లభించింది, పొందాము అనే పాట పాడుతూ ఉంటారు. ఈ సిద్ధి ప్రాప్తి యొక్క సేవయే విశ్వానికి అవసరం. అల్పకాలిక సిద్ధులు చేసేవారి వెనుక ఎంతగా భ్రమిస్తున్నారు! ఎంతగా తమ సమయాన్ని మరియు ధనాన్నిఉపయోగిస్తున్నారు!

వర్తమానసమయంలో సర్వాత్మలు శ్రమతో అలసిపోయి ఉన్నారు. సిద్ధిని కోరుకుంటున్నారు. అల్పకాలిక సిద్ధుల ద్వారా సంతుష్టం అవుతున్నారు కానీ ఒక విషయంలో సంతుష్టం అవుతుంటే ఇతర అనేక విషయాలు ఉత్పన్నం అవుతాయి.కానీ మరొక కోరిక ఉత్పన్నం అవుతుంది. ఇది కూడా అవ్వాలి,ఇది కూడా అవ్వాలి అని.వర్తమాన సమయ ప్రమాణంగా ఆత్మలైన మీ యొక్క సేవావిధి ఈసిద్ధి స్వరూపంగా ఉండాలి. అవినాశి,అలౌకిక ఆత్మికసిద్ధి మరియు ఆత్మిక చమత్కారం చూపించండి.ఈ చమత్కారం తక్కువైనదా ఏమిటి? మొత్తం ప్రపంచంలోని 99 శాతం ఆత్మలు చింత అనే చితిపై చనిపోయి ఉన్నారు. అలా చనిపోయిన వారిని బ్రతికించండి. క్రొత్త జీవితాన్ని ఇవ్వండి. ఒక ప్రాప్తి అనే కాలు ఉంది మరియు అనేక ప్రాప్తులతో అటువంటి ఆత్మలకు అవినాశి సర్వప్రాప్తుల యొక్క కాళ్ళు ఇవ్వండి.అంధులను త్రినేత్రిగా చేయండి. మూడవనేత్రం ఇవ్వండి. మీ జీవితం యొక్క శ్రేష్ఠ వర్తమానాన్ని మరియు భవిష్యత్తుని చూసే నేత్రం ఇవ్వండి.ఈ సిద్ధిచేయలేరా!ఈ ఆత్మికచమత్కారం చూపించలేరా! బికారీలను చక్రవర్తులుగా చేయలేరా! ఇలా సిద్ధిస్వరూప సేవ యొక్క శక్తులు బాబా ద్వారా లభించలేదా! ఇప్పుడు విధి స్వరూపంతో సిద్ధిస్వరూపంగా అవ్వండి. సిద్ధిస్వరూపం యొక్క సేవకి నిమిత్తంగా అవ్వండి. విధి అంటే పురుషార్ధం


Created by Universal Document Converter

యొక్క సమయంలో పురుషార్ధం చేసారు. ఇప్పుడు పురుషార్ధానికి ఫలంగా సిద్ధిస్వరూపసేవలో విశ్వం ముందు ప్రత్యక్షం అవ్వండి.ఇప్పుడు ఈ ధ్వని ప్రతిధ్వనించాలి -విశ్వంలో అవినాశి సిద్ధి ఇచ్చేటువంటి, కేవలం చూపించేది కాదు, ఇచ్చేటువంటి సిద్ధిస్వరూపంగా తయారుచేసేది ఈ ఈశ్వరీయ విశ్వ విద్యాలయమే అని.ఈ స్థానంఒకటే అని.స్వయం అయితే సిద్ధి స్వరూపంగా అయ్యారు కదా!

బొంబాయి వారు మొదట ఈ పేరుని ప్రసిద్ధంచేయండి. మాటిమాటికి శ్రమించడం నుండి విడిపించుకోండి. ఈరోజు ఈ విషయం గురించి పురుషార్ధం యొక్క శ్రమ చేసాను, ఈరోజు ఈ విషయంపై శ్రమచేసాను అని. ఇది పురుషార్ధం యొక్క శ్రమ. ఈ శ్రమ నుండి విడిపించుకుని ప్రాప్తి స్వరూప శక్తిశాలిగా అవ్వటమే సిద్ధిస్వరూపంగా అవ్వటం. ఇప్పుడు సిద్ధిస్వరూప జ్ఞానీఆత్మలుగా, యోగీ ఆత్మలుగా తయారవ్వండి మరియు తయారుచేయండి. అంతిమం వరకు శ్రమ చేస్తూనే ఉంటారా ఏమిటి! భవిష్యత్తులో ప్రాప్తిని పొందుతారా! పురుషార్ధం యొక్క ప్రత్యక్షఫలం ఇప్పుడు తినాలి. ఇప్పుడు ప్రత్యక్షఫలం తినండి తర్వాత భవిష్యఫలాన్ని తినాలి. భవిష్యత్తు యొక్క నిరీక్షణలో ప్రత్యక్షఫలాన్ని పోగొట్టుకోకండి. అంతిమంలో ఫలం లభిస్తుంది అనే నమ్మకంపై కూడా ఉండకూడదు. ఒకటి చేయండి మరియు కోట్లు పొందండి. ఇది ఇప్పటివిషయమే. ఎప్పటి విషయమో కాదు. అర్ధమైందా? బొంబాయి వారు ఏవిధంగా అవుతారు? నమ్మకం ఇప్పించేవారిగా అవ్వరు కదా!సిద్ధిబాబాగా ప్రసిద్ధం అవుతారు. ఈయన సిద్ధిబాబా, సిద్ధియోగి అని అంటారు కదా! బొంబాయి వారుకూడా సిద్ధి సహజయోగి అంటే సిద్ధిని పొందారు కదా! మంచిది.

సదా స్వతహాగా ఏకీరసంగా ఎగిరే పాటపాడేవారికి, సదా సిద్ధిస్వరూపంగాఅయ్యి అవినాశి ఆత్మిక సిద్ధి పొందేవారికి, ఆత్మికచమత్కారం చూపించేవారికి, చమత్కారి ఆత్మలకు, సదాసర్వప్రాప్తుల యొక్క సిద్ధిని అనుభవం చేయించే సిద్ధిస్వరూప సహజయోగి, జ్ఞానస్వరూప పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## బ్రాహ్మణుల యొక్క ప్రతీ అడుగు, సంకల్పం, కర్మతో విధానం నిర్మాణం అవుతుంది ...... 11-5-84

విధాత, వరదాత బాప్‌దాదా మాష్టర్ విధాత, వరదాత పిల్లలతో మాట్లాడుతున్నారు:-

విశ్వ రచయిత తన క్రొత్త విశ్వ నిర్మాణం చేసే విశ్వం యొక్క అదృష్టవంతులైన పిల్లలను చూస్తున్నారు. శ్రేష్ట భాగ్యవంతులైన పిల్లల యొక్క అదృష్టమే విశ్వం యొక్క అదృష్టం. క్రొత్త విశ్వానికి అధారస్వరూప శ్రేష్టపిల్లలు. క్రొత్త విశ్వానికి రాజ్యభాగ్యానికి అధికారి విశేషాత్మలు. మీ క్రొత్త జీవితం విశ్వ నవనిర్మాణాన్ని చేస్తుంది. విశ్వాన్ని శ్రేష్టాచారిగా సుఖశాంతి సంపన్నంగా తయారు చేయవలసిందే. మీ అందరి శ్రేష్ట దృఢ సంకల్పం యొక్క వ్రేలుతో కలియుగీ దు:ఖ ప్రపంచం మారిపోయి, సుఖ ప్రపంచంగా అయిపోతుంది. ఎందుకంటే సర్వశక్తివంతుడైన బాబా యొక్క శ్రీమతాన్ననుసరించి సహయోగిగా అయ్యారు. అందువలన బాబాతో పాటూ మీ అందరి సహయోగం, శ్రేష్ట యోగం విశ్వాన్ని పరివర్తన చేస్తుంది. శ్రేష్టాత్మలైన మీ యొక్క ప్రతీ సమయం


Created by Universal Document Converter